ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రైవేటు సైన్యం

-ఏ ఆస్పత్రిలో చూసినా వారిదే రాజ్యం
-ఇష్టారాజ్యంగా సెక్యూరిటీ గార్డుల వ్యవహారం
-లాఠీల్లాంటి కర్రలతో ఆస్పత్రుల ఆవరణల్లో వీరవిహారం
-దుర్భాషలాడటం, దాడులు చేయడం పరిపాటిగా మారిన వైనం

హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త

వాళ్లు సెక్యూరిటీ గార్డులు..గేటు దగ్గరి నుంచి డాక్టర్ను కలిసే దాకా అడుగడుగునా ఉరుముతూ కనిపిస్తుంటారు. తెలిసీతెలియక ఏదైనా అడిగితే చిరాకు పడుతుంటారు. మరోసారి అడిగామంటే అంతే సంగతులు.. అక్కడికి వచ్చే పేషెంట్ గజగ జలాడాల్సిందే. ఈ పరిస్థితి ఏదో ప్రైవేటు ఆస్పత్రుల్లోనిది కాదు.. మన భాగ్యనగరం లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల వ్యవహార శైలి. నిజం.. నగరంలోని గాంధీ, ఉస్మానియా, ఫీవర్, నిలోఫర్..ఇలా దాదాపు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రైవేటు సెక్యూరిటీ రాజ్యం నడుస్తోంది. ఒక రకంగా ప్రైవేటు సైన్యాన్ని పెంచి పోషిస్తున్నట్టే ఉంది వ్యవహారం. దూం ప్రాంతాల నుంచి వచ్చే రోగుల నుంచి డబ్బులు వసూలు చేయడం..గట్టిగా మాట్లాడితే దుర్భాష లాడటం... మరీ కాదంటే దౌర్జన్యం చేయడం పరిపాటిగా మారింది. తాజాగా గాంధీ ఆస్పత్రిలో ఉన్న పరిస్థితులు వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రుల్లోని ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల ఆగడాలు ప్రతిరోజు చర్చకు వస్తోంది. అనారోగ్యంతో కొందరు.. చావు కోరల్లో మరికొందరు..ఎప్పుడు ఏ వార్త వస్తోందోనని అనుక్షణం టెన్షన్‌తో ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద ఉండే రోగుల బంధువులకు ఈ ప్రైవేటు కాంట్రాక్ట్ సెక్యూరిటీ చీదరింపులు వారికి కన్నీళ్లు తెపిస్తున్నాయి.

ఆస్పత్రుల్లో తాకిడిని నియంత్రించేందుకు థర్డ్ పార్టీ ద్వారా ప్రైవేటు సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పరచుకుంటున్నారు. అయితే వారి వ్యవహార శైలి ఏ ఆస్పత్రిలో చూసినా ఎప్పుడైనా వివాదాస్పదమే. చిన్న విషయానికే రోగులపై విరుచుకుపడటం, దుర్భాషలాడటం సర్వసాధారణం అయింది. ఆస్పత్రులకు వచ్చే వారు అనారోగ్యంతో ఎంతో బాధతో వస్తుంటారు. కనీసం వారితో మర్యాదగా మాట్లాడుదామనే ఆలోచనే ఉండట్లేదని రోగులు వాపోతున్నారు. నేరస్తులను చూసినట్లు చూస్తుంటారని, చేతిలో లాఠీలాంటి కర్రలతో బెదిరిస్తుంటారని చెబుతున్నారు.

ఆస్పత్రుల్లో విధులు నిర్వర్తించే ప్రైవేటు సెక్యూరిటీకి తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాలి. ప్రజలతో ఎలా మెలగాలి?వారితో ఎలా ప్రవర్తించాలి? మానవతా దృక్పథం ఎలా అలవర్చుకోవాలి, వారికి ఎలాంటి సేవలు అందించాలి వంటి అనేక అంశాలపై వారికి అవగాహన కల్పించాలి. పైగా వీరిని గమనించే ఇన్‌చార్జి వారి ప్రవర్తన ఎలా ఉందనే దానిపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ప్రతిసారి షిఫ్ట్ మారుతున్న సమయంలో రోల్‌కార్‌కు పిలిచి వారికి సూచనలు చేస్తుండాలి. కానీ ఏ ఆస్పత్రిలో కూడా ఇలా జరుగుతున్న దాఖలాలు లేవు. దీంతో సెక్యూరిటీ గార్డులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉన్న సమస్యలపై దృష్టి సారించాల్సిన పరిపాలన యంత్రాంగం.. మసిపూసి మారేడు కాయ చేయడంపైనే దృష్టిసారిస్తోంది. ఆస్పత్రుల్లోని సమస్యలను ప్రజలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నా కూడా ఎన్నడూ లేని ఆంక్షలు విధిస్తున్నారు.

సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి ఆ సమస్యలు బయటకు రాకుండా మేనే జ్‌చేస్తే సరిపోతుందిలే అన్న చందంగా ఆస్పత్రి యాజమాన్యం వ్యవహరిస్తోంది. దీంతో రోగులకు ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పోతోందని పలు వురు పేర్కొంటున్నారు.

హైదరాబాద్ వార్త

నగరంలో క్రికెట్ ఫీవర్..

-పెళ్లిళ్లు, షాపింగ్ మాల్స్‌లో భారీ స్క్రీన్‌ల ఏర్పాటు

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త :

చాంపియన్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లోని షాపింగ్ మాల్స్, పెళ్లి వేడుకల్లో భారీ క్రికెట్ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. నగరంలో ఎక్కడా చూసిన ఆదివారం మధ్యాహ్నం నుంచే ప్రజలు టివిల ముందు అత్తుకునిపోయారు. మ్యాచ్ సందర్భంగా నగరంలోని రోడ్లన్నీ ఖాళీగా దర్శనమిచ్చాయి. భారత్, న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రేక్షకుల కోసం పలు హోటళ్ల వద్ద భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. ఫైనల్ మ్యాచ్ కావడంతో పలు చోట్ల ప్రజలు గుంపులు, గుంపులుగా చేరి టివిలు ముందు ఆసీనులైయ్యారు. కొందరు యువకులు టీమ్‌లుగా ఏర్పడి భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసుకుని విందులు చేసుకున్నారు. క్రికెట్ మ్యాచ్ కారణంగా నగరంలో రద్దీ తక్కువగా ఉంది. మ్యాచ్ కారణంగా ఆదివారం పలు వ్యాపార సముదాయాల వద్ద కూడా ప్రజలు తక్కువ సంఖ్యలో దర్శనమిచ్చారు. క్రికెట్ మ్యాచ్ భారత్ విజయం సాధిస్తుందనే ధీమాతో ప్రేక్షకులు బాణాసంచా ఏర్పాటు చేసుకున్నారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ర్యాలీలు నిర్వహించే పనిలో యువకులు ఉన్నారు.

అప్పుడే నీటి కష్టాలు

-అడుగంటుతున్న భుగర్భ జలాలు
-ముంచుకొస్తున్న తాగునీటి కొరత
-నష్టం కలిగితే తప్ప స్పందించని నీటి వినియోగదారులు
-ప్రైవేట్ వాటర్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్న జనం

హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త

భూగర్భజలాలు అడుగంటడంతో అసలైన ఎండలు రాకముందే నీళ్ల కోసం నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. పెద్ద ఎత్తున ట్యాంకర్లను బుక్ చేస్తున్నారు. గతేడాదితో పోల్చితే నగరంలో 50శాతం, ఫిబ్రవరిలో 60 శాతం వరకు ట్యాంకర్ల డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం 37శాతం ట్యాంకర్ల డిమాండ్ పెరిగిందని వాటర్ బోర్డు అధికారులు ప్రకటించారు.హైదరాబాద్ నగరంలో దాదాపు భుగర్భ జలాలు అడుగంటినట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్చి నెల ప్రారంభంలోనే మొదలైన వేసవి నీటి కష్టాలు..పలుచోట్ల అడుగంటిన భూగర్భ జలాలు..బోర్లు నుంచి నీరు రాక జనం ఆందోళన చెందుతుంటే..మరోపక్క కొత్తగా వీధికో బోర్‌ఏర్పాటు చేసుకుంటున్నారు. బెంగుళూరు తరహా నీటి సంక్షోభం నగరంలో రాకపోయినా తాగునీటి ఇబ్బందులు తప్పకపోవచ్చనే సంకేతాలు కనిపిస్తున్నాయి. కృష్ణా, గోదావారిల నుంచి హైదరాబాద్‌కు సరిపడా నీటి తరలింపు లేని కారణంగా చాలా ప్రాంతాల్లో నీటిసరఫరాలో ఫ్రెజర్ తగ్గిపోయింది. వేసవికాలం మొదలైనప్పటికి రానున్న ఏప్రిల్, మే మాసంలో తాగునీటి ఇబ్బందులు ఉత్పన్నమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కేవలం హైదరాబాద్ నగరంలోనే కాకుండా శివారు ప్రాంతాల్లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది.

పక్క రాష్ట్రాల పరిస్థితి రాకముందే....

ఇప్పటికే నగర శివారు ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులకు గురవుతున్నారు. పక్క రాష్ట్రమైన బెంగుళూరులో బిందెలు, కుండలతో తాగునీటి కోసం క్యూలు కడుతున్నారు. అక్కడి ప్రజలు దాదాపు 60నుంచి 70శాతం ప్రజలు తాగునీటి ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల కారణంగా వలసలు పోతున్నారని సమాచారం. నగరానికి దూరంగా వెళ్ళడం ద్వారా నీటి కొరతను అధిగమిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితులు మనకు రాకముందే మెల్కోకపోతే పరిస్థితి అలాగే ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో నీటి వృథాను అరికట్టాల్సిన అవశకతను అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ నగరంలో దాదాపు 14లక్షల తాగునీటి కనెక్షన్‌లు ఉన్నాయి. హైదరాబాద్, శివార్లు కలిపి ఓటర్ రింగురోడ్డు వరకు విస్తరించి ఉంది. నగరం దాదాపు 15వందల కిలోమీటర్‌ల మేర విస్తరించి ఉంది. తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థ కూడా దాదాపు 11వేల కిలోమిటర్‌లకు ఉన్నాయి. హైదరాబాద్ నగరానికి దాదాపు 150 నుంచి 200 కిలోమీటర్‌ల దూరం నుంచి తాగునీటిని తరలిస్తున్నారు. రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా జరుగుతుండడగా ఇక్కడి జనాలకు అవసరమైన నీటిని సరఫరా చేయడానికి అధికారులు నానా అవస్థలు పడుతున్నారు. నగర ప్రజల అవసరాలు తీర్చడానికి దాదాపు 2550 మిలియన్ లీటర్ల నీటిని తరలిస్తుండగా అందులో దాదాపు 500 మిలియన్ లీటర్ల నీరు వృథా అవసుతున్నట్లు సమాచారం. పైప్‌లైన్‌ల లీకేజీ, మరమ్మతు లు, పబ్లిక్ ట్యాప్‌లకు బిరాడాలు లేకపోవడం, ఓవర్ ఫ్లో, సర్వీసు రిజర్వాయర్‌ల మరమ్మతులు లాంటి సమస్యల కారణంగా నీటిని నష్టపోతున్నాము.

నీటి వృథాను అరికట్టలేని పరిస్థితి...

హైదరాబాద్ నగరంలో అరికట్టడంలో అధికారుల అలసత్వం ఎంతుందో, ప్రజల బాధ్యతాయాహిత్యం కూడా అంతే ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తాగునీటి అవసరాలకు కాకుండా తాగునీటిని ఇతర అవసరాలకు కూడా వినియోగించడం అలవాటుగా మార్చుకున్నారు. బట్టల ఉతకడం, వాహనాలను కడగడం, ఫ్లోర్ క్లీనింగ్ కోసం తాగునీటి వాడుతున్నారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్‌లలో క్లీనింగ్, కాలనీలు, గార్డెనింగ్ కోసం రీసైక్లింగ్ నీటిని వాడాల్సి ఉండగా తాగునీటిని వినియోగిస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లలో నీటి కనెక్షన్‌లకు ఎలాంటి ట్యాప్‌లు పెట్టుకోకపోవడం వల్ల నీటి సరఫరా జరుతున్నంత సమయం నీరు వృథాగా పోతుంటాయి. ఇండ్లముందు శుభ్రం చేసుకోడానికి కూడా మంచినీటిని వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే అపార్ట్‌మెంట్‌లు, ఇతర భవనాలలో ఇంకుడు గుంతల జాడకూడా కనిపించడం లేదని, ఉన్నా వాటిని ఉపయోగంలో పెట్టుకోకుండా నామమాత్రంగా ఉంటున్నాయని గుర్తించారు.

అడుగంటుతున్న భూగర్భ జలాలు....

నానాటికి తీవ్రమవుతున్న ఎండల కారణంగా భుగర్భ జలాలు అందుగంటుతున్నాయి. దీంతో ఈ వేసవిలో తీవ్ర నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితులు నెలకొంటున్నాయి. గత సంవత్సరంతో పోల్చితే. ఈయేడు నగరంలోని చాలా ప్రాంతాల్లో భుగర్భ జలాలు తగ్గుతూ వస్తున్నాయి. మారేడ్‌పల్లిలో గత సంవత్సరం 9.25 ఉండగా ఈయేడు 1189కు చేరింది. నాంపల్లిలో 3.89 ఉండగా 5.2కు చేరింది. చంద్రాయగుట్టలో 12. 24 ఉండగా 14.32కు చేరింది. కుల్సుంపురాలో 4.30 ఉండగా 8.1కు చేరింది. ఇలా భుగర్భ జాలలు అడుగంటుతుండగా ప్రజల్లో మాత్రం మార్పు కనిపించడం లేదు. తాగునీటిని కేవలం తాగడానికి మాత్రమే వినియోగించి వాడుక నీటికోసం బోరు బాబులపై ఆధారపడితే ఎంతో కొంత ఫలితం దక్కే అవకాశాలు ఉన్నాయి. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఉంది. అధికారులు ఒకవైపు చర్యలు తీసుకుంటున్నప్పటికి వాటిపట్ల నిరంతరం చర్యలు తీసుకోకపోవడం కారణంగా కనిపిస్తోంది. కోట్ల రూపాయలు వెచ్చించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తున్నా వాటి సంరక్షణ కోసం మాత్రం తీసుకుంటున్న చర్యలుక నిల్. ఇలాంటి పరిస్థితిలో ప్రజలు మాత్రమే బాధ్యతాయుతంగా ఉండాలని భావించడం కూడా అత్యాశే అవుతుంది. ముందుగా జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారుల ద్వారా ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను గుర్తించి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

వాటర్ బోర్డు సమాయత్తం..

ట్యాంకర్ల డిమాండ్‌ను అధిగమించేందుకు వాటర్ బోర్డు చర్యలు చేపట్టింది. ఫిల్లింగ్ స్టేషన్లు, ఫిల్లింగ్ పాయింట్ల ఏర్పాటుతోపాటు ట్యాంకర్ల సంఖ్య పెరిగింది. 2024 జనవరి వరకు 69 ఫిల్లింగ్ స్టేషన్లు ఉంటే..ఈ ఏడాది మరో పది పెంచారు. ఫిల్లింగ్ పాయింట్లు గతేడాది 93 ఉంటే ఈసారి వాటిని 123కు పెంచారు. ఇక సరఫరా చేసే ట్యాంకర్లు 2024 జనవరిలో 577 ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్యను 907కు పెంచారు. ట్యాంకర్లను బుకింగ్ చేసిన 24 గంటల్లోనే డెలివరీ చేస్తున్నామని, వేసవిలో కూడా ఇదే సమయంలో సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని వాటర్ బోర్డు ఉన్నతాధికారులు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం

- వాణిజ్యమార్కెట్‌లో అధ్వాన్నమైన పరిస్థితి
-సెల్లార్‌లలోని పార్కింగ్ స్థలాలు,వ్యాపార కేంద్రాలు,రోడ్లపై వాహనాలు,అన్నీ అక్రమాలే

గోషామహల్,మార్చి 9 ప్రభాతవార్త:

సెల్లార్‌లలో షాపులు...రహదారిపై వాహనాలు...ఇదీ గోషామహల్ నియోజకవర్గంలోని ప్రధాన వ్యాపారం వాణిజ్య మార్కెట్‌లలోని పరిస్థితి దీంతో రోజురోజుకూ రద్దీగా మారుతున్న మార్కెట్‌లలో ట్రాఫిక్ సమస్యలు తీవ్ర రూపం దాలుస్తుంది. పెరుగుతున్న జనాభాఅనుగు ణంగా రహదారులను విస్తరించకపోవడం,కమర్షియల్,కాంప్లెక్స్‌లలోని సెల్లార్‌లలో వాహనాల పార్కింగ్‌లకు బదులు షాపుల ఏర్పాటుతో ఈ మార్కెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి బేగంబజార్ ,బేగంబజార్‌చత్రీ, ఫీల్‌ఖానా, మహారాజ్ గంజ్,కిషన్‌గంజ్, ముక్తార్‌గంజ్,గౌలిగూడ చమన్,కోల్సా వాడి, సుల్తాన్‌బజార్,కోఠి తదితర మార్కెట్ ప్రాంతాలలో కొన్ని చోట్ల నిబంధనలకు విరుద్ధంగా కొన్ని కమర్షియల్ కాంప్లెక్స్‌లలోని సెల్లార్‌ల్లోషాపులను నిర్మిస్తున్నారు. స్థలాల ఖరీదు లక్షల రూపాయలలో ఉంటుంది. దీన్ని అసరాగా చేసుకుని కొందరు నిర్మాణదారులు,నియమనిబంధనలకు విరుద్ధంగా మహానగరపాలకసంస్థ అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు.కొందరు మహానగరపాలకసంస్థ టౌన్‌ప్లానింగ్‌శాఖ అధికారులు డబ్బులకు ఆశపడి నీతితప్పి ప్రవరిస్తూ అక్రమ కట్టడాల నిర్మాణాలకు అనుమతులను మంజూరు చేస్తున్నారు. సెట్ బ్యాక్ జరగకుండా కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లోని సెల్లార్లలో షాపుల నిర్మాణంతో ఈ కాంప్లెక్స్‌లకు వచ్చే కొనుగోలుదారులతో సైతం షాపుల యజమానులు కూడా తమ వాహనాలను రహదారులపైనే నిలుపుతున్నారు. ఫలితంగా ఇక్కడి మార్కెట్ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు నిత్యకృత్యంగా మారాయి ఈ మార్కెట్ ప్రాంతాలలో కొన్ని చోట్ల దుకాణాదారులు రహదారులను అక్రమించుకుని తమ వస్తువులను ఏర్పాటు చేసుకుంటున్నారు.దీంతో ప్రయాణికుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.ఈ విషయంలో సంబంధిత ట్రాఫిక్ పోలీసు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. బేగంబజార్, సుల్తాన్‌బజార్,ఫీల్‌ఖానా తదితర ప్రాంతాలలో తీవ్రరూపం దాల్చుతుంది. ఆయాశాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.బహిరంగంగా రహదారులతోపాటు ఫుట్‌పాత్‌లను అక్రమించుకుని వ్యాపారులు చేస్తున్నప్పటికి అటు ట్రాఫిక్ పోలీసు లు,లాఅండ్ అర్డర్ పోలీసులు,జిహెచ్‌ఎంసి టౌన్‌ప్లానింగ్ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.గత రెండు రోజుల క్రితం ఫీల్‌ఖానాలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదంసంభవించిన సంఘటన జరగడంతో అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కిందకు వచ్చారు.ఇలాంటి భవనాలకు పార్కింగ్ స్థలంలో లేదు.సెల్లార్ సైతం షాపులను ఏర్పాటు చేసుకుని వ్యాపారులుచేసుకుంటున్నారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు స్పందించే అధికారులు అటు తరువాత పట్టించుకోవడంలేదు

వారం రోజుల్లో నీటి సమస్యకు పరిష్కారం

- రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్
- ఆనందం వ్యక్తం చేసిన పద్మశ్రీహిల్స్ కాలనీ ప్రజలు

బండ్లగూడ కార్పొరేషన్‌లో నీటి సమస్యను పరిష్కరించాలని జల మండలి ఎండితో ఫోన్‌లో మాట్లాడుతున్న ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్.

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త :

వారం రోజుల వ్యవధిలో బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో నీటి సమస్య పరిష్కారం అవుతుందని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం నీటి సమస్యను పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షకు దిగిన పద్మశ్రీహిల్స్ కాలనీ ప్రజల వద్దకు జ్ఞానేశ్వర్ వెళ్లారు. వారిని అడిగి సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. వెంటనే వారి సమక్షంలోనే జల మండలి ఎండికి ఫోన్ చేసి బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలో నెలకొన్న నీటి సమస్యను వివరించారు. ప్రజలు దీక్షలు చేస్తున్న విషయంను చెప్పారు. ఏది ఏమైనా నీటి సమస్యను పరిష్కారించాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కోరడంతో వారం రోజుల సమయంలోనే నీటి ఇబ్బందులను దూరం చేస్తామని, వారానికి రెండు మార్లు నీటిని సరఫరా చేయిస్తామని జల మండలి ఎండి హామీనిచ్చారు. ఈ సంభాషణను అంతా విన్న కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. మేము పిలువకున్నా, మా సమస్యలు పత్రికలలో చూసి మా కాలనీకి వచ్చి మా సమస్య పరిష్కారం కోసం జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చూపిన చొరవ మరువలేమన్నారు. ప్రజల సమస్యల పట్ల చొరవ చూపే నాయకులు రాజకీయాలలో పెరుగాల్సిన అవసరం ఉందని కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో ఇప్పుడు ఆర్థిక సమస్యలు పెరిగి, అనుకున్న స్థాయిలో పాలన అందడం లేదన్నారు. రోజులో 16.గంటల పాటు రాష్ట్ర అభ్యున్నతి, ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి శ్రమిస్తున్నారన్నారు. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలు గాడిన పడుతున్నాయని, త్వరలోనే సీఎం తన మార్క్ పాలనను చూపిస్తారని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందించాలని జ్ఞానేశ్వర్ సూచించారు.

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

ప్రసంగిస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. "అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "ఛేంజింగ్ లీగల్ ల్యాండ్ స్కేప్ అండ్ రైట్స్ ఆఫ్ ఉమెన్" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఐలు మహిళా రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ సీహెచ్ శైలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జస్టిస్ రాధారాణి ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్త్రీలు ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా ఇంటి పనులు తప్పడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత, వృత్తి సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడంలో తీవ్ర ఒత్తిళ్లకు గురువుతున్నారని వ్యాఖ్యానించారు. మహిళలు భయపడాల్సిన అవస రం లేదని, ఎన్నో రకాల చట్టాలున్నాయని, అలాంటి వాటిపై అవగాహన చేసుకొని సమాజంలో ముందుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో ఐలు రాష్ట్ర కార్యదర్శి కె పార్థసారథి, ఐలూ రాష్ట్ర కమిటీ మహిళా జనరల్ సెక్రటరీ ఎం వనజ, కో కన్వీనర్ మంజుల, నాయకులు ఉ మాదేవి అన్నపూర్ణ, భారత లక్ష్మి కుమారి, రామచంద్రారెడ్డి, మాదవరెడ్డి, ప్రవీణ్, శర్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నార్కెట్‌పల్లి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అల్వాల్ యువకులు మృతి

అల్వాల్, మార్చి 9 ప్రభాతవార్త: విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నగరంలోని అల్వాల్‌కు చెందిన ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించి బాధితులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ దేవుని అల్వాల్‌కు చెందిన కుంచ సాయిగౌడ్(36), మచ్చబొల్లారం వాస్తవ్యుడైన సందీప్ గౌడ్(28)లు మరో ముగ్గురు స్నేహితులుతో కలిసి ఆదివారం అర్ధరాత్రి ఎంజి కారులులో విజయవాడకు బయలు దేరారు. తెల్లవారు జామున నార్కెట్‌పల్లి, లింగోటం వద్దకు రాగానే పొగ మంచు కారణంగా రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు గుద్దింది. ప్రమాదంలో ఎంజి కారు గుర్తు పట్టలేనంతగా తుక్కుగా మారి పోయింది. సంఘటా స్థలంలోనే సాయి గౌడ్, సందీప్ గౌడ్‌లు మరణించగా మరో ముగ్గురిని వైద్య పరీక్షలు నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముగ్గురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. సీజింగ్‌కు సంబంధించిన అంశంలో వీరంతా తరుచు విజయవాడకు వెళ్ళడం జరుగుతుందని తెలుస్తోంది.

బాచుపల్లిలో స్వచ్ఛమైన గాలి లేక ఇక్కట్లు పడుతున్నాం...

-ప్లీజ్ స్టాప్ ఇండస్ట్రియల్ పొల్యూషన్... -బాచుపల్లిలో ప్రజల నిరసన ర్యాలీ...

నిజాంపేట్, మార్చి 9, ప్రభాతవార్త

పీసీబీ అలసత్వం మా ప్రాణాలకు శాపం... నిజాంపేట్ పరిసర ప్రాంతం ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చే హక్కు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక బాచుపల్లి ఇండస్ట్రీస్ నుండి రాత్రి వేళ్లలో రాసాయనిక వాయువులు వదులుతున్నందుకు తరచూ శ్వాసకోస వ్యాధుల భారిన పడుతున్నాం అంటూ ఆదివారం బాచుపల్లిలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. "స్టాప్ పొల్యూషన్,టేక్ యాక్షన్" పేరుతో ప్లెక్సీలు చేతబూని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. స్థానిక ప్రజల నిరసనకు స్థానిక మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు మద్దతు తెలిపి పీసీబీ అధికారుల తీరును ఎండగట్టారు. ఎంతో కాలంగా బాచుపల్లి పరిసర ప్రాంతంలో పెద్ద ఎత్తున ఇండస్ట్రీస్ నుండి విష వాయువులు వెలువడుతున్నాయని వాపోయారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను గుర్తించి చర్యలు తీసుకోవాలని పలు మార్లు ఫిర్యాదు చేసినా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. పీసీబీ అధికారుల నిర్లక్యంతో స్థానికంగా స్వచ్ఛమైన గాలి లేక విష పూరిత గాలులు పీల్చుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అంటూ ఆందోళన చెందారు. స్థానిక ప్రజలందరు మూకుమ్మడిగా సిల్వర్ ఓక్స్ స్కూల్ నుండి బాచుపల్లి సిగ్నల్ చౌరస్తా వరకూ భారీ నిరసన ర్యాలీ చేపట్టి పీసీబీ అధికారులకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు.

బాచుపల్లిలో ఇండస్ట్రీయల్ పొల్యూషన్ స్టాప్ చేయాలని నిరసన ర్యాలీ చేపడుతున్న స్థానికులు

వెంటనే కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని, అలాగే కాలుష్య పరిశ్రమలకు సహకరిస్తున్న పీసీబీ అధికారులపై యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం ప్రత్యేక రాష్ట్రం కోసం 2011 మార్చి 10వ తేదీన నిర్వహించిన మిలియన్ మార్చ్ స్ఫూరితో ఆదివారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అనేక మంది ఉద్యమకారులు 'ప్రతిజ్ఞ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ కారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వచ్చిన ఉద్యమ కారులు ఈ ప్రతిజ్ఞ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సంర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ చీమా శ్రీనివాస్, పటేళ్లో సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలపై ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల స్థలం, పెన్షన్ ఇవ్వాలని, ఉద్యమ కారుల గుర్తింపు కోసం ఒక కమిటిని వేసి గుర్తింపు కార్డులను ఇవ్వాలని, ఉద్యమ కారుల సంక్షేమ కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు వీరాస్వామి, కొండ స్వామి, ఐలయ్యాయాదవ్, జ్యోతిరెడ్డి, గగన్‌కుమార్, జానికిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెన్‌టిక్స్‌పై పరిశోధన చేసిన శ్రీకృష్ణ సమాజానికి ఆదర్శం

శ్రీకృష్ణను సత్కరిస్తున్న వెంకటయ్య, కృష్ణస్వరూప్

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: సమాజంలోని సమస్యలపై పోరాటం చేస్తూ జనటిక్స్ విభాగంలో గుండెపోటు లాంటి గోప్ప అంశాలపై పబ్బతి శ్రీకృష్ణ పిహెచ్‌డి చేయడం అద్భుతమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కని వెంకటయ్య చెప్పారు. శ్రీకృష్ణ సమాజానికి ఆదర్శమని, ఒక వైపు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వాదాన్ని బతికిస్తూ మరొక వైపు సైన్స్‌లో ఇలాంటి పరిశోధనలు చేయడం సమాజానికి ముఖ్యమన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జెనిటిక్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించిన శ్రీకృష్ణను ఆదివారం శాంతి చక్ర అపార్ట్‌మెంట్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సామాజిక కార్యకర్త వెంటకయ్య, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్, ప్రొఫెసర్ వెంకటదాసు, ప్రొఫెసర్ వెంకటరాజ్యం, సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ అధ్యక్షుడ దాసరి లక్ష్యయ్య, తారా అధ్యక్షుడు డా.దాసరిరంగా, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వినయ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ పాలమూరు ప్రాంతం నుంచి పేద ఎస్సీ కుటుంబంలో జన్మించిన శ్రీకృష్ణ డాక్టరేట్ సాధించడం గోప్ప విషయమని అభినందించారు. ఆయన పరిశోధన ఫలాలు సమాజానికి అందాలంటే ప్రభుత్వాలు ప్రోత్సహించాలన్నారు. అనంతరం వారు శ్రీకృష్ణను ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారికి శస్త్రచికిత్స

నాంపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తర్వాత సుమారు దశాబ్ధ సంవత్సరాలపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా విశేష సేవలందించిన విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారికి శస్త్రచికిత్స జరిగింది. ప్రధాన సలహాదారుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా రంగస్థలం, కళారంగంలో వివిధ కళలు, కళాకారులు, కళా సాంస్కృతిక సంస్థల అభ్యున్నతికి అన్నివిధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ పెద్దదిక్కుగా తోడ్పాటుతో చేదోడువాదోడుగా నిలువడమేకాక ఉభయ తెలుగురాష్ట్రాల కళా సాంస్కృతిక, రంగస్థల రంగాల్లో తనవంతు ప్రముఖ సేవలు అందించడం విశేషం. గత కొన్ని సంవత్సరాలుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న డా. కె.వి.రమణాచారి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుల సలహామేరకు 15నెలల క్రితం ఎడమ మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోగా, నాలుగురోజుల క్రితం నగరంలోని ప్రముఖ ఆస్పత్రిలో ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్యులచే కుడి మోకాలుకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. శస్త్రచికిత్స విజయవంతం అయినట్లు, వైద్యుల పర్యవేక్షణాంతరం ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ చేయనున్నట్లు వెల్లడించారు. నెలరోజులపాటు పూర్తి విశ్రాంతి తర్వాత ఫిజియోతెరఫీతో ఆయన పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలిపారు.

దశాబ్దాల మహిళల పోరాట ఫలితమే మహిళా దినోత్సవం

సత్కారగ్రహీతలైన మహిళామణులతో ఓలేటి, గౌరీశంకర్, విజయకుమార్, సుధారాణి తదితర అతిథులు

రవీంద్రభారతి, మార్చి 9 ప్రభాతవార్త : అనేక దశాబ్దాలుగా అనునిత్యం అనేకరకాల వివక్షలకు గురవుతూ ఎంతో మానసిక వేదనను అనుభవించిన మహిళామణుల పోరాట ఫలితమే ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవమని ముఖ్యఅతిథి ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం అన్నారు. మహిళల జీవిత చైతన్యానికి గుర్తుగా పోరాటం జరుపుతున్నారని, ఆర్థిక కుటుంబ బాధ్యతలను ఒక గృహిణిగా, తల్లిగా, భార్యగా ఎదుర్కొంటూ ఆదర్శంగా నిలబడడం స్ఫూర్తిగా తీసుకోవాలని గౌరవ అతిథి ఆచార్య గౌరీశంకర్ అభిప్రాయపడ్డారు. నవ్యసాహితీ సమితి, నవ్యనాకట సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకులకు డా. ఫణీంద్ర అధ్యక్షత వహించగా వేమరాజు విజయకుమార్, ఆర్ఎస్.సుధారాణి, లక్ష్మీ మానస, ఆచార్య శరత్‌జ్యోత్స్నారాణి అతిథులతో కలిసి వివిధ రంగాల ప్రముఖ మహిళలు డా. ముక్తేవిభారతి, డా. కామిశెట్టి గోదాలక్ష్మి, నిష్టల సుధామాలలను ఘనంగా సత్కరించారు. సభకుముందు ప్రదర్శింపబడిన శారదా విజయం సాహిత్య రూపకం సభికులను విశేషంగా ఆకట్టుకుంది.

శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం

బహుతులను అందచేసిన కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా

గన్‌ఫౌండ్రి,మార్చి 9ప్రభాతవార్త: ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నారాయణ సేవా సమితి జాతీయ ఉపాధ్యక్షురాలు అరుణజ్యోతి పాల్గొన్నారు.కాగా స్కిల్ ఇండియా డెవలప్‌మెంట్,ఉచిత బ్యూటిషన్ ట్రైనింగ్ కోర్సులలో శిక్షణ పొందిన వారికి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా సర్టిపికెట్లనుఅంద చేశారు. ఈకార్యక్రమంలో కావ్య,నిత్య,స్వప్న, గీత,రాజలక్ష్మిరేఖ ,మౌనిక, లలిత,శోభ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డయాబెటిస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలి

హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త

డయాబెటిస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రముఖ డయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్‌కుమార్ కాందార్ అన్నారు. క్షుదిరాం మెమోరియల్ డయబెటిక్ క్యాంపస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డయబెటిక్ ఆరోగ్య వైద్య శిబిరం జరిగింది. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ సమీపంలోని మాణికేశ్వర్‌నగర్‌లో 7 టెంపుల్స్ కమ్యూనిటీ హాల్‌లో ఈ ఉచిత వైద్య శిబిరం జరిగింది.తార్నాకలోని కాందార్ డయాబెటిస్ సెంటర్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ షుగర్ వ్యాధితో బాధపడేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డయాబెటిస్ సోకిన వారికి అనేక రంగాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయని, శరీరంలోని పలు అవయవాలపై ప్రభావం చూపిసూనత ఉంటుందన్నారు. చివరికి గుండె, కిడ్నీతోపాటు కంటి, వినికిడి వంటి సమస్యలు ఏర్పడుతాయని తెలిపారు. శరీరంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకునేందుకు బాధితులు నితనయం ట్యాబ్లెట్లు వేసుకుంటారని, షుగర్

క్షుదిరాం మెమోరియల్ డయబెటిక్ క్యాంపస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో మందులు పంపిణి చేస్తున్న డాక్టర్ దిలీప్‌కుమార్ కాందార్

లెవల్స్ బాగా పెరిగిపోయినవారికి ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకుంటూ ఉంటారని తెలిపారు. ప్రస్తుతం వ్యాధికి కొత్త చికిత్సలు, మందులు అందుబాటులోకి వచ్చిందన్నారు. శరీరక వ్యాయామం,ధ్యానం వంటివి అలవర్చుకోవాలని కోరారు.ఇటీవల క్షుదిరాం మెమోరియల్ డయబెటిక్ క్యాంపస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు డయాబెటిక్ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ పేదవర్గాలకు ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ దిలీప్‌కుమార్ కాందార్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్షుదిరాం మెమోరియల్ డయబెటిక్ క్యాంపస్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ మోనాలిస భదురీ, బిజెపి సీనియర్ నాయకులు రాము వర్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారులు మారినా ఆగని అక్రమ నిర్మాణాలు...

-అక్రమ నిర్మాణాలకు అంతెక్కడ
-కొంపల్లి మునిసిపల్‌కి తూట్లు.. అటకెక్కిన నిబంధనలు
-అడ్డగోలుగా అనుమతులు... విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు

కొంపల్లి, మార్చి 09, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో నగరంలో వేగంగా విస్తరిస్తున్న అభివృద్ధిలో పోటీపడే కొంపల్లి మున్సిపల్‌లో అధికారులు అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలోనే మునిగితేలుతున్న వైనాన్ని స్థానిక ప్రజలు విమర్శలు చేస్తున్నారు. అక్రమ నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణాలకు ఊతమిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డదారిలో అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఉండే అధికారులు హయాంలో అనేక అక్రమ నిర్మాణాలు జరిగాయి. అయితే ఇప్పుడు కొత్తగా వచ్చిన అధికారులు కూడా అదే బాటలో అక్రమాలకు ప్రోత్సహిస్తున్నట్టు అక్రమ నిర్మాణాలే నిదర్శనం. గత కొంతకాలంగా పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు పుట్టుకొచ్చాయి. అధికారులు, సిబ్బంది వెలుగుబడితో ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రణాళికాబద్ధంగా నిర్మితమైన అక్రమాలకు మాయని మచ్చను తెస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి నిర్మాణాల వ్యవహారం పాలక మండలి నుంచి కమిషనర్ వరకు తెలిసి మౌనంగా ఉంటున్న ఘటనలు లెక్కకు మించి ఉన్నాయి. అభివృద్ధికి సహకరించాల్సిన అధికారులు అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారుస్తూ కొంపల్లి అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కొంపల్లి మున్సిపాలిటీలో కొత్తగా నియమితులైన కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఇక్కడ వెలుస్తున్న ఈ అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుని కొంపల్లి మున్సిపల్ అభివృద్ధిని పెంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సున్నితత్వం మానవత్వం నిండిన 'మధు కవనం'

-ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మహ్మద్ సలీమ్

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: మధువనం కవితా సంపుటి లో సున్నితత్వం మానవత్వం పరిమళించే కవితలు వున్నాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.కాశీం అన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ రచయిత్రి మృదుల రచించిన 'మధుకవనం' గ్రంథావిష్కరణ సభ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు (రాజేంద్రనగర్) మహ్మద్ సలీమ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కాశీం గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కవిత్వం రాసే ప్రతి కవీ కవిత్వం గురించి అమ్మ నాన్న గురించి తప్పక రాస్తారు అని అలాగే మృదుల గొప్పగా భావవ్యక్తీకరణ చేశారు అని ప్రశంసించారు. ప్రేమ, ప్రకృతి వ్యాఖ్యానించటం కవిత్వం అని, మృదుల కవిత్వం అంతా అదేనని అన్నారు, స్త్రీ లకు పరిశీలన శక్తి ఎక్కువ అని, మృదుల లో అట్టి ప్రతిభ వుందని అభినందించారు, ఐతే నేడు అసమ్మతి ప్రకటిస్తేనే నేరంగా భావించే సందర్భంలో మృదుల వాస్తవ పరిస్థితి పరిశీలన చేసి రాబోయే రోజుల్లో సామాజిక దృక్పథంతో రాయాలని కోరారు. కీలకోపన్యాసం చేసిన మహబూబ్‌నగర్ ఎంవిఎస్ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కోడోజు కృష్ణమూర్తి, మాట్లాడుతూ సమాజ హితం, సాహిత్య లక్ష్యం ఇనా నియమిత నిబంధనలు వుండవని

'మధు కవనం' గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.కాశీం

అన్నారు. కవి ఆలోచనలు అక్షర రూపం దాల్చి నప్పుడు అత్యుత్తమ సంస్కారం వ్యక్తీకరణ కావాలని అన్నారు. మృదుల కవిత్వం అదే దిశ గా సాగింది అని తెలిపారు. సంఘాన్ని ప్రశ్నించే తత్వం లోతైన అధ్యయనం, వాస్తవిక దృష్టితో మృదుల కవిత్వ రచన చేసారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, బేగంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ త్రిపురం భాస్కర్‌రెడ్డి, మహేశ్వరం తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాల తెలుగు(పీజీటి) డాక్టర్ వి.జయప్రకాశ్, ఘట్‌కేసర్ సాంఘికసంక్షేమ గురుకుల కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఆసిరెడ్డి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచీకరణ నేపథ్యంలో కుల వృత్తులు దెబ్బతిన్నాయి

వుస్తకాలను ఆవిష్కరిస్తున్న సిరికొండ మధుసూదనాచారి

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకుడు కన్నెగంటి వెంకటరమణ రాసిన వ్యాసాల సంపుటి 'కాకతీయుల గురించి మరికొంత' అనే పుస్తకాన్ని, విశ్వ బ్రాహ్మణ ధర్మపీఠం సంచాలకులు చొల్లేటి కృష్ణామాచార్యులు రచించిన 'విశ్వ శిల్పి రామప్ప రమణీయ శిల్పకళ' అనే చారిత్రక నవలను రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తెలుగు విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియం ఆదివారం ఆవిష్కరించారు. ధర్మపీఠం స్వర్ణోత్సవాల సందర్భంగా జరిగిన ఈ పుస్తకాల ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో కుల వృత్తులు పూర్తిగా దెబ్బతిన్నాయని, ప్రస్తుతం డబ్బు, రాజ్యాధికారం సమాజాన్ని శాసిస్తున్నాయని చెప్పారు. విశ్వబ్రాహ్మణ జాతిని అభ్యుదయ పథంలో నడిపించడానికి విశ్వ బ్రాహ్మణ ధర్మపీఠం ఒక మార్గ దర్శకంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్, విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సభాపతి డా.త్రిమూర్తుల గౌరీశంకర్, పద్మశ్రీ కూరెళ్ళ విఠలాచార్య, వేలు ఆనందాచారి తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సేవాభాగ్యం

మున్సిపల్ మహిళా ఉద్యోగులకు నూతన వస్త్రాలను అందించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: నిరుపేదలకు, దివ్యాంగులకు, చిన్నారులకు, మహిళలకు ఆసరాగా అపూర్వ విమెన్ అండ్ వైల్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ నిలుస్తోందని ఆ సంస్థ అధినేత్రి లక్ష్మీపద్మజ అన్నారు. గత పదేళ్లుగా పెద్ద ఎత్తున సేవాకార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆదివారం గాంధీనగర్ లోని సంస్థ కార్యాలయంలో మున్సిపల్ మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పద్మజ ఆహారం, నూతన వస్త్రాలను అందించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో తరుచూ అన్నదానాలు, వస్త్ర, విద్యాదానాలు నిర్వహిస్తూ ఆపన్నులకు తల్లో నాలుకలా నిలుస్తోంది. తాజాగా వీరు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి కె. పార్థసారథి, ప్రజా గాయత్రి, కె.శ్రీనివాస్ బియ్యం బస్తాలు, నిత్యవసర వస్తువులను అందజేశారు.

వాటర్ వర్క్స్ అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.నర్సింహ్మా

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌లో పనిచేస్తున్న కిందస్థాయి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమని ఎఐటియుసి రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా అగ్రహం వ్యక్తం చేశారు. హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డు స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివరేజ్ కార్మికులకు జనరల్ పర్పస్ ఎంప్లాయీస్‌కు ప్రమోషన్‌లు కల్పించాలని కోరారు. 1990 నుంచి కార్మికులకు ప్రమోషన్‌లు కల్పించకపోవడం దారుణమని, వారు పదన్నోతి లేకుండానే పదవి విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అర్హతలు ఉన్నవారికి గ్రేడ్ 2లో పదోన్నతలు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా హెచ్‌ఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, బదిలీలు సక్రమంగా చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కె.రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె నర్సింహ్మా, జిబి సర్వేశ్, దేవదాస్, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ముత్త సంపత్, కనకాల శ్యామ్ తెలంగాణ హక్కుల వేదిక అధ్యక్షుడు కోశిక శ్రీనివాస్, మల్ శెట్టి కురుమ, ప్రధాన కార్యదర్శి చిలంపల్లి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాడి రమేష్ , దయ్యల శ్రీనివాస్, గణం నరసింహ తదితరులు పాల్గొన్న దృశ్యం

మహిళలు చట్ట సభలలో సమన్యాయం సాధించే వరకు పోరాడాలి

నిజాంపేట్, మార్చి 9, ప్రభాతవార్త

మహిళల హక్కులు, చట్ట సభలలో సమన్యాయం సాధించే వరకు పోరాడాలని భారత జాతీయ మహిళా సమాఖ్య మేడ్చల్ జిల్లా నాయకురాలు పాలభిందెల సింధూరీ అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మార్చి 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుతున్న సందర్భంగా ఆదివారం నిజాంపేట్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మేడ్చల్ జిల్లా నాయకురాలు పాలభిందెల సింధూరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) భారత జాతీయ మహిళా సమాఖ్య ఏర్పడి 70 సంవత్సరాల అయిందని, నాటి నుండి దేశ వ్యాప్తంగా మహిళాల కోసం అనేక పోరాటాలు చేసి సాధించుకున్నామని అన్నారు. అటి హక్కులను కాపాడుకునే బాధ్యత మహిళలుగా మన పైన వుందని అన్నారు. పూర్వం కాలంలో మహిళా చదువుకునే హక్కు లేదు అని, ఖర్కానాలో పని చేసే మహిళలు తమ పసి పిల్లలకు పాలు ఇచ్చే హక్కు కూడా లేదని, ఆ టైంను కూడా లెక్క వేసి జీతం లోనుండి కట్ చేసే దౌర్భాగ్యపు పరిస్థితులు చూశారు అని అన్నారు. మనువాదులు, బ్రాహ్మణవాదులు మహిళలను వంట గదికే పరిమితం చేశారు అన్నారు. అ స్థాయి నుండి ఇప్పుడు ఆకాశమే హద్దుగా ఎక్కడ చూసిన మహిళలు,

మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

ప్రతి పనిలో మహిళలు పురుషునితో సమాన హక్కు సాధించమని అన్నారు. ఈ ప్రయాణంలో అనేక మంది మహిళ మూర్తులు, సావిత్రి బాయి లాంటి వారు అనేక పోరాటాలు చేశారు అని అన్నారు. ఇప్పుడు ఇంకా మహిళపై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరుగుతూనే వున్నాయిఅని అన్నారు. మహిళాపై జరుగుతున్న అకృత్యాల ఆగిపోయే వరకు పోరాటాలు నిరహించాలని, చట్ట సభలో 33 రిజర్వేషన్ కల్పించేవరకు పోరాటం చేయాలనీ వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు రాధిక, రమ, తులసి, ఆదిలక్ష్మీ, అలివేలు, గంగామణి, ఉషారాణి, సుజాత, పావని, పద్మ, సునీత, సంధ్య కుమారి, మేఘన, కుమారి, శ్యామల, అరుణ, శిరీష, లక్ష్మీ, సుధా, అనిత, వనిత, పాల్గొన్నారు.

రక్తదానం చేస్తే ఒక జీవతం నిలబడుతుంది: లక్ష్మి

రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారీస్

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: సమాజ సేవలో తాము సైతం అంటూ ఎప్పుడు ముందుండే బ్రహ్మకుమారీస్ సంస్థ ఆదివారం మణికొండలోని ల్యాంకో హిల్స్‌లోగల మంజీర హాల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. అన్నదానం చేస్తే ఒక్కపూట అకలి తీరుతుందని, రక్తదానం చేసే ఒక జీవితమే నిలబడుతుందని మణికొండ శాఖ సంచాలకురాలు లక్ష్మి చెప్పారు. ఆనేక మంది యువకులు, పెద్దవారు ఎంతో ఉత్సహంగా, స్వచ్ఛందంగా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధీరజ్‌అగర్వాల్, డాక్టర్ రోషణి, రెడ్ క్రాస్ ఛైర్మన్ విజయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మకుమారీస్ సమాజానికి చేస్తున్న సేవల గురించి, ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి అవసరమైన ఉపాయాలను శంషాబాద్ శాఖ బ్రహ్మకుమారీస్ శాఖ ఇన్‌చార్జి శక్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి సరోవర్ అకాడమీ ప్రతినిధులు కోమల్, తులసీ, రామ్‌గోపాల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వాసివి ఇంజనీరింగ్ కళాశాల ఉచిత ఆరోగ్య శిభిరం

సైఫాబాద్, మార్చి 9 ప్రభాతవార్త: వాసవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్, ఒలివ్ హాస్పటల్ మెహదీపట్నం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కళాశాల ప్రాంగణంలో ఇబ్రాహింబాగ్ గ్రామ నివాసితుల కోసం ప్రత్యేకంగా 'ఉచిత ఆరోగ్య శిభిరం' నిర్వహించడం జరిగింది. ఈ శిభిరాన్ని కళాశాల సంయుక్త కార్యదర్శి ఎం.ఆనంద్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.వి.రమణ కలిసి ప్రారంభించారు. ఈ శిభిరంలో ఇసిజి, 2డి ఎకో, బోన్ మినరల్ డెన్సిటి (బిఎండి), ఘగర్, రక్తపోటు తదితర పరీక్షలు ఆ గ్రామ ప్రజలకు ఉచితంగా నిర్వహించి, వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.పి. వెంకటేశ్వరరావు, ఎం.వి.రవికుమార్, ఎస్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుల బృందం విజయవంతంగా ఈ శిభిరాన్ని నిర్వహించడం జరిగింది.

43 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వవిద్యార్థులు

తాను రచించిన వుస్తకాన్ని మిత్రులకు అందజేసి సత్కరించిన డా.లక్కరాజు నిర్మల

తార్నాక, మార్చి 9 ప్రభాతవార్త : ఉన్నత చదువులు చదివి వేర్వేరు ప్రదేశాల్లో స్థిరపడిన స్నేహితులు 43 ఏళ్ల తర్వాత కలుసుకున్న అరుదైన ఘటన తార్నాకలో చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్‌లో 1982లో బీఈడీ చదివిన మిత్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం తార్నాకలో డా.లక్కరాజు నిర్మల నివాసం

అనాథ బాలలకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలి : ఉశాశ్రీ

రాధాకృష్ణ బాలిక భవన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

మెహిదీపట్నం, మార్చి 9, ప్రభాతవార్త : అనాథ బాలలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ డిస్ట్రిక్ మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ అన్నారు. దేశంలో వివిధ కారణాలతో బాల, బాలికలు అనాథలుగా మారుతున్నారని, వారిని చేరదీసి సహాయం చేస్తేనే వారు అభివృద్ధి చెందుతారన్నారు. నానల్ నగర్ లోని రాధాకృష్ణ బాలిక భవన్ లో కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మామిడి మాధవి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు కావలసిన సహాయ సహకారాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉషశ్రీ, మామిడి మాధవిలు మాట్లాడుతూ... నేటి సమాజంలో బాలురతో సమానంగా బాలికలు అన్ని రంగాలలో ముందు ఉండడం సంతోషకరమన్నారు. రాధాకృష్ణ బాలిక భవన్ లో విద్యను అభ్యసిస్తున్న బాలికలు అందరికీ తన సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉమారాణి, అడ్వకేట్ లతా, గైనిక్ స్పెషలిస్ట్ డాక్టర్ కవిత, ఈ ఎన్ టి డాక్టర్ గాయత్రి, కవిత, సౌమ్య బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహిళలు కోటీశ్వర్లు కావాలనేదే ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే శ్రీగణేష్

3వ వార్డు సఖీ భవన్‌లో బహుమతులు ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కోటీ మహిళలు కోటీశ్వరులుగా కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం 3వ వార్డు సఖీ భవన్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు అన్నిరంగాలో్ల అభివృద్ధి చెందాలని, పారిశ్రామిక వేత్తలుగా, కోటీశ్వరులుగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సి.సంతోష్ యాదవ్,ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి : ఆదం సంతోష్

అడ్డగుట్ట డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్ తదితరులు

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే స్వయం ఉపాధి పథకంలో ప్రాధాన్యత ఇస్తున్నారని సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ తెలిపారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆదం సంతోష్ కుమార్ అడ్డగుట్ట డివిజన్‌లోని శాంతి నగర్, శేషాపహాడ్, ఇందిరా నగర్ సి,డి.కాలనీ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆదం భరత్ కుమార్, ఆదం సృజన్, గంట రాజు సాగర్, మంద ప్రభాకర్, శివకుమార్ పాల్గొన్నారు.

త్యాగరాయ గానసభలో 'లలిత సంగీతానికి పట్టాభిషేకం'

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: ప్రముఖ కవి రసమయి సంస్థ అధినేత డాక్టర్ ఎం.కె.రాము జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'లలిత సంగీతానికి పట్టాభిషేకం' కార్యక్రమాన్ని ఈ నెల 11 వ తేదీన శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకుడు జె నరసింహా రావు తెలిపారు. ముఖ్య అతిథిగా హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ పాల్గొంటారని, ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత ప్రధాన కమిషనర్ నరసింహాప్ప అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, నేటి నిజం పత్రిక సంపాదకుడు బైస దేవదాసు, లలిత సంగీత స్వర కర్త పివి. సాయిబాబా తదితరులు అతిథులుగా పాల్గొంటారు. ఈ సందర్భంగా 'లలితసంగీతానికి పట్టాభిషేకం' పేరుతో లిటిల్ మ్యూజిక్ అకాడెమీ విద్యార్థులు రామాచారి నిర్వహణలో డాక్టర్ రాము రచించిన గీతాలు ఆలపిస్తారు. డాక్టర్ రాము ఐదు దశాబ్దాలు పైగా రసమయి సంస్థ ద్వారా ఎన్నో సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. డాక్టర్ రాము బాల భవన్ సంచాలకునిగా బాలలను నృత్యం సంగీతం తదితర అంశా లు లో ప్రోత్సహించి వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి బాలశ్రీ అవా ర్డ్ లు పొందేందుకు కృషి చేశారు. డాక్టర్ నారాయణ రెడ్డి గీతాల పై పరిశోధన చేసి సినారె గీతాలు లయత్మకత అంశం పై డాక్టరేట్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి అందుకున్నారు.

మహిళా గాయనీమణులకు ఘన సత్కారం

మహిళా గాయనీమణులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, మారి 9 ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లోని కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా జరిగింది. ఆదివారం మహిళా గాయనీ మణులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిటీ కల్చరల్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లావణ్య నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులఉ నారగౌని పురుషోత్తమ్ మాట్లాడుతూ మహిళల కృషి అనితరసాధ్యం అంటూ కొనియాడారు. "మహిళలు బాగుంటేనే ప్రపంచం బాగుంటుంది. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు," అంటూ మహిళా శక్తిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సాహిత్య, సంగీత, కళా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

పోటీలతో క్రీడాకారుల ఉత్తమ ప్రతిభ వెలికి వస్తుంది : కార్తిక్‌రెడ్డి

- కెసిఆర్ ట్రోఫీ విజేతలకు బహుమతుల ప్రదానం

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త :

పోటీలు క్రీడాకారులలోని ఉత్తమ ప్రతిభను వెలికి తీస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పి.కార్తిక్‌రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పేరుపై మణికొండ బిఆర్ఎస్ నేత బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి "కేసీఆర్ ట్రోఫీ" పేరుతో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. 11.జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో ఆల్ఫా, అరోలియా అవేంజర్స్ జట్లు ఫైనల్స్‌లో హోరాహోరీగా తలపడ్డాయి. ఆల్ఫా జట్టు విజేతగా నిలిచి కేసీఆర్ ట్రోఫీతో పాటు రూ.75.వేల నగదును కైవసం చేసుకుంది. అలాగే అరోలియా జట్టు రన్నరప్‌గా నిలిచి రూ.50.వేలు, మూడో స్థానంలో నిలిచిన జైహనుమాన్ జట్టు రూ.25.వేలు సాధించాయి. విజేతలకు ఆదివారం మణికొండ మున్సిపాలిటీలో బహుమతుల ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ నిత్య సాధన, ఆట పట్ల అంకిత భావం, విజయ కాంక్ష ఉన్న జట్లే విజేతలుగా నిలుస్తాయన్నారు. 11. జట్లలోని సభ్యులంతా క్రీడా స్ఫూర్తితో ఆడారని తెలిపారు. ఆటల వలన మనలో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే అలవాటు పెరుగుతుందన్నారు. జట్టు సభ్యుల మధ్య

కేసీఆర్ ట్రోఫీ విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతులను అందజేస్తున్న రాజేంద్రనగర్ బిఆర్ఎస్ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి దృశ్యం

సఖ్యత, ఐకమత్యం పెరుగుతుందన్నారు. క్రమం తప్పకుండా ఆటలు ఆడే వారిలో శారీరక, మానసిక వికాసం పెరుగి, సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీకాంత్, అజయ్, రమేష్, దీపక్‌సింగ్, రమేష్‌సింగ్, మనోజ్, రఘు, బిఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్య, అందె లక్ష్మణ్‌రావ్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, రామ సుబ్బారెడ్డి, మాల్యాద్రినాయుడు, యాలాల కిరణ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలి : ఎమ్మెల్సీకవిత

ఎమ్మెల్సీకవితకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న అభినందనలు తెలుపుతున్న నివేదిత సాయన్న

కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త: మహిళల హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ బిఆర్ఎస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత సాయన్న ఆదివారం కంటోన్మెంట్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు,గిఫ్ట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ కవితను కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేత గజ్జెల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం కొనసాగాల్సిన అవసరం ఉంది

- డాక్టర్ విజయలక్ష్మి

అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించిన దృశ్యం

హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన సభలో విద్యావేత్తలు కామర్స్ సీనియర్ ప్రొఫెసర్ ప్రశాంత్ ఆత్మ మాట్లాడుతూ సమానత్వం కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా మహిళల హక్కుల కోసం వాదించడం శక్తివంతమైనదన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ విద్యావేత్త, న్యాయనిపుణురాలు ప్రొఫెసర్, డాక్టర్ బి.విజయలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలకు బలం లాంటిదని, ముఖ్యంగా స్థితిస్థాపకత పునరుద్ధరణ గుర్తు అని అన్నారు. అన్ని రంగాల్లో మహిళల సహకారం చాలా అవసరమని, ఫలితంగా అభివృద్ధిలో అన్నిరంగాల్లో ముందుకు వెళ్ళడం సాధ్యమవుతుందన్నారు. మహిళాభివద్ధిలో పురోగతి సాధిస్తేనే దేశం ప్రగతివైపు పయనించడం సాధ్యమవుతుందన్నారు. అవంతి డిగ్రీ కళాశాల డైరెక్టర్ డా.డి.వెంకటరావు ప్రసంగించారు. కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల డైరెక్టర్(హెచ్ఆర్) డాక్టర్ వై.జయప్రద, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రియాంక, ఆంగ్ల విభాగం అధ్యాపకురాలు షేక్ అయేషా పాల్గొన్నారు.

యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి -ఎంపి డాక్టర్ లక్ష్మణ్

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రమాదంలో ఉన్నవారికి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని లక్ష్మణ్ సూచించారు. ఆదివారం గాంధీ నగర్ లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జనసేన పార్టీ ముషీరాబాద్ సీనియర్ నాయకుడు కార్తీక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కే .లక్ష్మణ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలు ప్రమాదంలో ఉన్నప్పుడు రక్తం కొనలేక, సకాలంలో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు దాతలు అందజేసే రక్తం వరం లాంటిదని అన్నారు. జన సేన పార్టీ అధినేత, ప్రముఖ హీరో పవన్ కళ్యాణ్ ను యువత స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం కొనసాగుతున్నదని, తెలంగాణలో సైతం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్య లు కుశాల్ గౌడ్, కె. రాహుల్ నాయకులు సురేష్, రవి, విజయ్ ,శివ పాల్గొన్నారు

స్వయం ఉపాధి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో రంగారెడ్డి జిల్లా జనశిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మీర్‌పేట్ మున్సిపల్ కమీషనర్ జ్ఞానేశ్వర్, జనశిక్షణా సంస్థ డైరెక్టర్ రామమోహన్‌లు కుట్టు, డ్రెస్ మేకింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 80 మంది మహిళలను ప్రశంసించి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పోరెడ్డి పద్మ, మహిళా సంఘ అధ్యక్షురాలు కళావతి, ఉపాధ్యక్షురాలుతో పాటు ఆర్‌పి కవిత, విజయలక్ష్మి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సొసైటీ ఫర్ ది డెఫ్ రాష్ట్ర స్థాయి సమావేశం

ప్రసంగిస్తున్న డిఎస్‌డీ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, చిత్రంలో కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్ తదితరులున్నారు

చిక్కడపల్లి, మార్చి 9 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం యుడిఐడీ గుర్తింపు కార్డులు జారీ చేయడం శుభపరిణామం అని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కోకన్వీనర్‌లు కాటమోని వెంకటేశ్ గౌడ్‌లు వ్యాఖ్యానించారు. చిక్కడపల్లిలో డిఎస్‌డి కేంద్ర కార్యాలయంలో సంఘం సభ్యులు ఇమ్రాన్, ప్రేమ్ కుమార్, అంతగిరి, సుదర్శన్‌లతో కలిసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం యుడిఐడీ గుర్తింపు కార్డులు జారీ అంశం 2016 సంవత్సరంలో నిర్ణయం తీసుకుందని, దేశంలో కొన్ని రాష్ట్రాలలో దివ్యాంగులకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20 రకాల పథకాలు, రాయితీలను అమలు చేయకపోవడం వల్ల డిఎస్‌డి జాతీయ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సాధికారత శాఖ కార్యదర్శి డాక్టర్ రాజేశ్ అగర్వాల్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించామని, వెంటనే స్పందించిన కేంద్ర ప్రభుత్వం గత నెల 18న అన్ని రాష్ట్రాలలో యుడిఐడీ కార్డులు జారీ చేసి దివ్యాంగులకు సంక్షేమ పథకాలు, రాయితీలు అమలు చేసేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్‌డి సభ్యులు డాక్టర్ రాజేశ్ అగర్వాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే తలసాని

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బుద్ధానగర్ కాలనీ సంఘం సభ్యులు

కంటోన్మెంట్, మార్చి 9 ప్రభాతవార్తః కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అమీర్‌పేట లోని బుద్ధానగర్ కాలనీకి నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన బాజీబాబా, కాలనీ వాసులతో ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ బాజీబాబాకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కాలనీ వాసులు వినోద్, శ్రీను, భిక్షపతి, జహంగీర్, సుమన్, రాము, గోపి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరెల పంపిణీ

కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న శిల్పారెడ్డి

నిజాంపేట్, మార్చి 9, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిజాంపేట శాఖ సీనియర్ నాయకురాలు శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని పారిశుద్ధ కార్మిక మహిళామూర్తులకు చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, బిజెపి నాయకులు సచిన్, సతీష్ కృష్ణ, పాండు, బండారి లేఔట్ కాలనీ వాసులు పడాల వెంకటేశ్వర్లు, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యతను పెంపొందించేందుకు సహకరించాలి

విద్యార్థులతో వాసు గ్రూపు అధినేతలు బెజ్గామ్ శ్రీనివాస్,రమేష్‌లు

గన్‌ఫౌండ్రి,మార్చి 9ప్రభాతవార్త: విద్యార్థులలో నైపుణ్యతను పెంపొందించేందుకుగాను ప్రతి ఒకరు సహకరించాలని వాసు గ్రూపు(ఫార్మాస్యూటికల్స్)అధినేతలు బెజ్గామ్ శ్రీనివాస్, రమేష్‌లు అన్నారు.జాతీయస్థాయి విద్యార్థుల సాంకేతిక వేడుకలను సిబిఐటి కళాశాలలో ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో సిబిఐటి కళాశాలలో మెకానిక్ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థులకు వాసుగ్రూపు కొంత మేరకు స్పాన్సర్‌చేశారు.ఈ విభాగానికి చెందిన విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు.విద్యార్థులను సన్మానించారు.మూడవ సంవత్సరం విద్యార్థులు బెజ్జిని చిదానంద కృష్ణా,బండారు ఆర్శిత్,బెల్లంకొండ విజయ్‌రామకృష్ణార్జున్,పారుపల్లి గౌతమ్ తదితరులు ఉన్నారు.మున్ముందుకూడా ఆదు కుంటామన్నారు.

ఫేజ్-2లో యువత ప్లేగ్రౌండ్ కోసం అందరూ సహకరించాలి: ఎమ్మెల్యే

వనస్థలిపురం, మార్చి 9 ప్రభాతవార్త:

వనస్థలిపురం డివిజన్ ఫేజ్-2లోని గ్రౌండ్‌లో యువత కోసం ప్లేగ్రౌండ్ నిర్మించాలని నిర్ణయించినట్లు ఎల్.బి. నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. పార్కును అభివృద్ధి చేయాలని కొందరు, ప్లేగ్రౌండ్‌ను ఏర్పాటు చేయాలని కొందరు ఎమ్మెల్యేను కోరారు. ఈక్రమంలో ఆదివారం ఆయన స్థానిక కాలనీ వాసులు, యువతతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఖాళీ స్థలంలో రాత్రి వేళ మందుబాబులు మద్యం సేవిస్తూ హంగామా చేస్తున్నారని, యువత క్రికెట్ ఆడుతూ ఇళ్ల కిటికీల అద్దాలు పగులగొడుతున్నారని వివరించారు. పెద్దపెద్ద శబ్దాలు పెట్టి ఇబ్బందికి గురిచేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ వనస్థలిపురంలో ఖాళీ స్థలానికి కొంత దూరంలోనే జయశంకర్ పారు క్ఉందని, పోలీస్‌స్టేషన్ వెనుక మరోపార్కు, రైతుబజార్ దగ్గర మరో పార్కు ఉందని తెలిపారు. ఎనిమిదేళ్ల నుంచి 80 ఏళ్ల వరకు అందరికి ఆరోగ్యం, ఉల్లాసాన్ని పెంపొందించేందుకు పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువత ఆడుకోవడానికి ప్లేగ్రౌండ్ లేదన్నారు. ప్రస్తుత స్థలంలో యువతపే గ్రౌండ్‌కోసం ఏర్పాట్లు చేస్తామన్నారు. కాలనీవాసులకు మందుబాబులతో ఇబ్బందులు కలుగకుండా సీసీ కెమెరాలను ఏర్పాటుచేసి పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేస్తామన్నారు. క్రికెట్ బాల్ ఇళ్లల్లో పడకుండా జాలీ ఏర్పాటు చేస్తామన్నారు. మహిళల కోసం క్రికెట్‌నెట్ కూడా వేయిస్తామన్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో కొంత మంది కాలనీవాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని తనకు ఎవరిపై కోపాలు లేవన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్లేగ్రౌండ్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రవికుమార్, నాయకులు సంజయ్‌కుమార్, శివశంకర్, రామ్మోహన్, కాలనీ వాసులు జగదీష్, ప్రవీణ్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

కాలనీవాసులతో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

గొప్పలు చెప్పడం మానండి... ప్రజల తిప్పలు తప్పించండి : తోకల శ్రీనివాస్‌రెడ్డి

- పద్మశ్రీహిల్స్ ప్రజల రిలే నిరాహార దీక్షకు మద్దతు ఇచ్చిన బిజెపి

నార్సింగి, మార్చి 9 ప్రభాతవార్త : అవి చేశాము, ఇవి చేశామని గొప్పలు చెప్పడం మాని, ప్రజల తిప్పలు తప్పించడంపై దృష్టి పెట్టాలని రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బండ్లగూడ కార్పొరేషన్ పద్మశ్రీహిల్స్ కాలనీలో నీటి తిప్పలు తప్పించాలని ప్రజలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు బిజెపి మద్దతు ఇచ్చింది. ఆదివారం తోకల శ్రీనివాస్‌రెడ్డి, బండ్లగూడ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు మమేష్ యాదవ్‌లు కాలనీ వాసుల వద్దకు వచ్చి రిలే దీక్షలకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేవలం ప్రజలకు మంచనీళ్లు తాగించేందుకే పార్టీ మారినట్లు ప్రకటించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు పదేళ్ల నుంచి పద్మశ్రీహిల్స్ కాలనీ వాసులు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పదేళ్లవుతున్నా ఎందుకు ఈ కాలనీ వాసులకు తాగునీటిని అందించలేకపోతున్నారని నిలదీశారు. పదేళ్ల నుంచి అధికార పార్టీలోనే స్థానిక రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కొనసాగుతున్నారని, అయినా ప్రజల కనీస అవసరమైన తాగునీటిని సరఫరా చేయించలేక, చతికిల పడడం సిగ్గుచేటన్నారు. ఎన్ని ఇబ్బందులు పడితే ప్రజలు ఎర్రటి ఎండను సైతం లెక్క చేయకుండా రిలే నిరాహార దీక్షకు దిగుతరని పేర్కొన్నారు. కార్పొరేషన్ కమీషనర్లు, కార్పొరేటర్లు, మేయర్లు, జల మండలి అధికారులు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్లకు పదేళ్ల నుంచి పద్మశ్రీహీల్స్ కాలనీ వాసులు తమ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రాలు ఇస్తూనే ఉన్నారని, ఏ ఒక్కరు కూడా వారి ఇబ్బందని దూరం చేయకపోవడం దారుణమన్నారు. పార్టీలు మారడం పక్కన పెట్టి, ప్రజల సమస్యలు పరిష్కరించడంపై శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు హితవు పలుకుతున్నామని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వారం రోజులలో నీటి సమస్యను పరిష్కరించకపోతే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నీటి ఇబ్బందులపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రజలకు మద్దతుగా నిలిచి, తాగునీటిని సరఫరా చేయలేని చేతగాని దద్దమ్మ సర్కారు మెడలు వంచి నీటిని సరఫరా చేయిస్తామని తోకల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నిరుడు శేఖర్ ముదిరాజ్, నరేష్, గోపి, నవీన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, భువనేశ్వరి, పవన్‌సాయి, రాజు, లంకల సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీహిల్స్ కాలనీ వాసులకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి.

శాంతావసంతా ట్రస్ట్ బహుముఖ సేవలు : ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

నాంపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : మానవుల శారీరక ఆరోగ్యానికి ఔషధాలను, మానసిక ఆరోగ్యానికి ఉత్తమ సాహిత్యాన్ని అందిస్తున్న శాంతా వసంతా ట్రస్ట్ డా. కె.ఐ. వరప్రసాదర

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో పారిశుధ్య స్పెషల్ డ్రైవ్

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సానిటరీ ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి ఆధ్వర్యంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా 21వ డివిజన్‌లో నాలాను, 30, 32 డివిజన్లలో మాన్‌హోళ్ళను గల్ఫర్ మిషన్‌తో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కార్పొరేషన్‌లో స్వచ్ఛదనం, పారిశుధ్యాన్ని కాపాడడానికి ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇళ్ళ వద్దకు వచ్చే చెత్త ఆటో రిక్షాల సిబ్బందికి చెత్తను అందజేసి కార్పొరేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

బడంగ్‌పేట్‌లో మహిళా ఎస్ఐలకు సన్మానం

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న వివిధ పోలీస్ స్టేషన్‌లలో పని చేస్తున్న మహిళా ఎస్ఐలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు. స్థానిక 31వ డివిజన్ బడంగ్‌పేట్ గ్రీన్‌రిచ్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మహిళా ఎస్ఐలు బి.ప్రియాంక, జి.శిరీష, ఎం.మౌనిక తదితరులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.శ్రావ్య, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి:కళ్లెం

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎల్.బి.నగర్, మార్చి 9 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హయాత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ సుప్రజా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం హయాత్ నగర్ వార్డు కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఆరోగ్య సంరక్షణకు సంబంధించి పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రజ ఆసుపత్రి జిఎం సిగ అజయ్‌కుమార్‌గౌడ్, ఆసుపత్రి వైద్యులు కళ్యాణి, ప్రణయ, దుర్గాప్రసాద్, కార్తికేయ, ప్రదీప్, మాచిరాజు, బిజెపి నాయకులు గంగాని శ్రీను, పాండాల శ్రీధర్, శ్రీకర్ణ సంఘీ, అశోక్, వప్పరి వెంకటేష్, సురేష్, నర్సింహారెడ్డి, అరుణ్, ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం : పవన్

ఎల్.బి.నగర్, మార్చి 9 ప్రభాతవార్త: రక్తదానం చేయడం వల్ల మరొకరికి ప్రాణదానం చేసిన వారమవుతామని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. నాగోల్ మెయిన్‌రోడ్ వద్ద పద్మ పూజిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరం కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసినవారిని అభినందించారు. మంచి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పద్మ పూజిత ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కరీం, బిజెపి నాయకులు సుందర్‌నారాయణ, తోట మహేందర్‌యాదవ్, కొత్త తిరుమల, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

బోడుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : బోడుప్పల్ గాయత్రినగర్‌లోని శ్రీ గాయత్రి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పలువురు పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో బోడుప్పల్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు, భక్తులు పాల్గొన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం యుక్తిరెడ్డి శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కోమలాల, లలిత హారతి, గరుడ గమన, జతిస్వరం, దశావతరం, బృందావన నిలయే, మహాగణపతిమ్, మూషిక వాహన, బ్రహ్మాంజలి, కుండపై దీపాలతో నృత్యం అంశాలను కళాకారులు నేహా, శాన్వి, కృతిక, అక్షయ, రూప, అన్విక, రూహిక, ప్రియా, షణ్ముఖ,ప్రావీణ్య తదితరులు ప్రదర్శించి మొప్పించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

ఘనంగా లయోలా మోడల్‌స్కూల్ వార్షికోత్సవ వేడుక

హయత్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: విద్యార్థులకు విషయాన్ని విశ్లేషణాత్మకంగా వివరించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన లయోలా మోడల్‌స్కూల్ 35వ వార్షికోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి లయోలా స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. కరస్పాండెంట్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ... 35 ఏళ్లుగా తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు వేరు వేరు రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈక్రమంలో తమకు సంపూర్ణ సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయా విభాగాలలో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ అభినందన్ గౌడ్, తారామతిపేట బ్రాంచ్ ప్రిన్సిపల్ ప్రహర్షగౌడ్, హెచ్ఎం శైలజ పాల్గొన్నారు.

అజిత్ రెడ్డి దంపతులను పరామర్శించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

తీగల అజిత్ రెడ్డి, తీగల సునరిత రెడ్డి దంపతులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, చిత్రంలో మాజీ మంత్రి మహముద్ అలీ అలీ తదితరులు

మలక్‌పేట్, మార్చి 9 ప్రభాతవార్త : మలక్ పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ తీగల అజిత్ రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తీగల సునారిత రెడ్డి దంపతులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. తీగల అజిత్ రెడ్డి, సునరిత రెడ్డి దంపతుల కుమారుడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించాడని తెలియడంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం వారి నివాసానికి విచ్చేసి వారిని పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెంబడి మాజీ మంత్రి మహముద్ అలీ, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు ఆజం అలీ, చల్లురి రఘు నందన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆస్తి పన్ను పెంపు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : టియుడిఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు ఎదుర్కొంటున్న ఆస్తి పన్ను పెంపు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగ్గించే ప్రయత్నం చేస్తామని తెలంగాణ పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టియుడిఎఫ్ఐడిసి) ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. జిల్లెలగూడ గాయత్రినగర్ చౌరస్తా సమీపంలోని వంగ శంకరమ్మ గార్డెన్స్‌లో ఆదివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల అసోసియేషన్ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నుల తగ్గింపు డిమాండ్‌తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గత రెండు సంవత్సరాల నుండి కాలనీల అభివృద్ధి, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, ఇంటి పన్నుల తగ్గింపు కోసం పోరాడుతున్న ఫెడరేషన్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆర్థిక భారమైన పన్నుల తగ్గింపుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఇంటి పన్నుల తగ్గింపు కోసం తాను చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు. ఫెడరేషణ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ఆంజనేయులు మాట్లాడుతూ బడంగ్‌పేట్ కార్పొరేషన్, జిహెచ్ఎంసిలో అనుసరించినటువంటి టాక్స్ విధానం ఆన్యువల్ రెంటల్ వాల్యూ ఆధారంగా మీర్‌పేట్‌లో టాక్స్

టియుడిఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న మీర్‌పేట్ కార్పొరేషన్ కాలనీ అసోసియేషన్ల ఫెడరేషన్ సభ్యులు

విధానాన్ని అమలు చేసి పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు వెంకటయ్య, మల్లారెడ్డి, ప్రేమ్‌చందర్‌రెడ్డి, పద్మాచారి, శివానందం, శ్రావణ్, ప్రభాకర్‌రావు, జగాల్‌రెడ్డి, శాంతమూర్తి, సుధాకర్‌రెడ్డి, సహదేవ్, అర్జున్, మాలతి, సునీత, రాజేశ్వర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో రూ.43.27 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ఉప్పల్, రామంతాపూర్ డివిజన్‌లో రూ.43.27 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప్పల్, చర్లపల్లి కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి, బొంతు శ్రీదేవి తదితరులతో కలిసి పలు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మందముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ సర్కిల్‌లో అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉప్పల్ నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయించిందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.240 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. ఉప్పల్ డివిజన్‌లో రూ.43.27 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈనెల 11వ తేదిన ప్రారంభిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని, బిఆర్ఎస్ పార్టీ నేతలు పేదలకు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి తౌఫిక్, సీనియర్ కాంగ్రెస్ నేతలు కంది ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్, డివిజన్ అధ్యక్షుడు బాకారం

ఉప్పల్‌లో విలేకరుల సమావేశంలో అభివృద్ధి పనుల వివరాలు వెల్లడిస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, ఎం.రజితరెడ్డి, బొంతు శ్రీదేవి తదితరులు

లక్ష్మణ్, సీనియర్ నేతలు సుర్వి మురళీ, తవిడబోయిన గిరిబాబు, కంది శ్రవణ్‌రెడ్డి, మోహన్, గరిక సుధాకర్, చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తెల్కల మోహన్‌రెడ్డి, కొంపల్లి బాలరాజు, అమరేశ్వరి, ఆగంరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రఫీక్, రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్‌గౌడ్, నాగ శేషు, సాయిగౌడ్, విజయ్‌కుమార్, గడ్డం యాదగిరి, దేవిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పీరంబీ, నాగూర్‌బాషా, ధర్మనాయక్, కిషోర్, మల్లికార్జున్, మహేష్, అమర్, వర్కల మధన్‌గౌడ్, రాజేష్, ఖాజా, సత్యం, శ్రీరాములు, జంగయ్య, కిరణ్, రాధాకృష్ణ, అన్వర్, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండల నూతన కమిటి ఎన్నిక

ఉప్పల్, మార్చి 9 ప్రభాతవార్త : ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండల కమిటిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవినాష్, జి.కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకుంటూ తీర్మానించారు. ఎస్ఎఫ్ఐ ఉప్పల్ మండల అధ్యక్షునిగా బి.సాయి, చరణ్, కార్యదర్శిగా శ్రీమాన్, గౌరవ అధ్యక్షునిగా బి.సాయిచరణ్‌నాయక్, ఉపాధ్యక్షుడు సాయి అజయ్, సహాయ కార్యదర్శిగా రాజేష్, కమిటి సభ్యులుగా గిరి, చరణ్, సాను, ప్రణీత్, నీరజ్, రాకేష్, వర్షిత్, సాయితేజ, పి.సంజయ్, జి.సంజయ్, అనురిద్, గణేష్, సాయిరామ్ తదితరులు ఎన్నికైనట్లు కమిటి నేతలు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సమస్యలపై తమ పోరాటం సాగుతుందని తలెఇపారు. విద్యార్థులపై వత్తిడి లేకుండా విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

మహిళాలు సమాజానికి వెన్నుముక : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలప్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త: మహిళలు సమాజానికి వెన్నుముక అని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిపేర్కొన్నారు. ముసారాబాగ్ డివిజన్ శాలివాహన నగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నవ్వ మహిళ గ్రూప్ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు, ఆటల పోటీలు, అంధుల సంగీత విభావరి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన సమాజానికి మహిళలు చేసిన అద్భుతమైన సహకారాని గుర్తించి అభినందించే రోజు అని అన్నారు. మహిళ దినోత్సవం నాడు మాత్రమే కాకుండా ప్రతి రోజు మహిళలకు మద్దతు ఇవ్వడం, గౌరవించడం కొనసాగిద్దమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆశాజ్యోతి, క్రాంతి,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామచార్య, కార్యదర్శి కమలకర్, కోశాధికారి యదయ్య, నాయకులు సుద, రఘునందన్, జ్యోతిరెడ్డి, సబిత తదితరులు పాల్గొన్నారు.

దుద్దెడ గురుకుల పాఠశాలలో మహిళా దినోత్సవం

కొండపాక, మార్చి 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని దుద్దెడ గురుకుల పాఠశాలలో మహిళాల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళల రుణం తీర్చుకొలేనిది, సహనానికి వారు ప్రతికలని స్త్రీలు లేకుండా సమాజమే లేదని గురుకుల పాఠశాల దుద్దెడ పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు చిట్యాల నర్సింలు అన్నారు.గురుకుల పాఠశాల, కళశాలలో పేరేంట్స్ కమిటీ అధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు పాఠశాల లో, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరంలో ఒక్కరోజే కాకుండా మహిళాలు ప్రతి రోజు పూజింపబడాలని ఆయన సూచించారు. మహిళాలు తల్లిగా, చెల్లిగా, బార్యగా మరేన్నో రూపాల్లో బాధ్య లను మోస్తు పురుషుల కష్టసుఖాల్లో సగ భాగంగా నిలుస్తున్న మహిళాలను ఎప్పటికి గౌరవిస్తునే ఉండాలన్నారు. స్త్రీశక్తి ముందు ఎశక్తి నిలిచి గెలువలేదని మహిళాల గొప్పతనాన్ని ఆయన ప్రశంసించారు. ప్రిన్సిపల్ సతీష్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణ, జూనియర్ ప్రిన్సిపల్ స్వప్నజోతి, పేరేట్స్ కమిటీ సభ్యులు జాలిగామ నర్సింగరావు, మునిగడప రమేష్, కొడిమ్యాల శ్రీనివాస్, సిర్సనగండ్ల నర్సింలు, కొలిపాక భవాని తదితరులు పాల్గొని, మహిళా మూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా దుద్దెడ గ్రామంలోని దేశాయి బ్రదర్స్ లిమిటెడ్ బీడి కంపెనీలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంపచోటి కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీడి కార్మిక సంగ్ ప్రధాన కార్యదర్శి సిలువేరు కిష్టయ్య ముఖ్య అతిథిగా హాజరైనారు.

చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20వేల సహాయం

గజ్వేల్ టౌన్, మార్చి 9 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం 76వ సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని భారత్‌నగర్‌లో నివాసం ఉంటున్న జక్కా నితిన్(22) కారు డ్రైవర్ కాగా పని ముగించుకొని బైక్‌పై ఇంటికి వస్తున్న క్రమంలో మరో బైక్ ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆర్‌విఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతుండగా వారిది పేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న చెలిమి ఫౌండేషన్ ప్రతినిధులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15వేలు అందజేయగా, దోస్తోంకా గ్యారేజ్ మిత్రులు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, పెద్దూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మెనార్టీల నూతన కార్యవర్గం ఎన్నిక

కొండపాక, మార్చి 9, ప్రభాతవార్త : దుద్దెడ గ్రామ ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీంగా ఎనుకున్నారు. అధ్యక్షుడుడిగా ఎండి అక్బర్‌పాషా, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ నబీ, ప్రధాన కార్యదర్శిగా నూరోద్దిన్ , క్యాషియర్‌గా నవీద్, సలహాదారులుగా సల్మాన్, గూడ్ సాబ్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పలాలను ప్రతి పేద కుటుంబనికి అందేలా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రఫీయొద్దిన్, మెహినోద్దిన్, జబ్బార్, షాదుల్, అక్రమ్, సల్మాన్, అజ్గర్, అస్లాం, సమీర్, సాహెబ్ పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సింగం సత్తయ్యకు సన్మానం

మర్కుక్, మార్చి 9 (ప్రభాతవార్త): మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య ఇటీవల బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం పాములపర్తి గ్రామంలో సింగం సత్తయ్యను బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ మర్కుక్ మండలం నుండి రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. బిజెపి పార్టీ అభివృద్ధి కోసం కలిసిమెలిసి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు మహేష్‌గౌడ్, అశోక్, ఉప్పరి నరేష్, తండ స్వామి, పాతూర్ కుమార్ పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే

నర్సాపూర్, మార్చి 9, ప్రభాతవార్త : విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ముఖ్యమైనవని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు శనివారం సాయంత్రం నర్సాపూర్‌లోని డాన్‌బాస్కో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో టెక్నాలజీని ఎంతవరకు ఉపయోగించుకోవాలో అంతవరకే ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. టెక్నాలజీ ద్వారా తెలియని విషయాలను తెలుసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. టెక్నాలజీ ద్వారా నాలెడ్జి పెంచుకోవడానికి అతిగా టెక్నాలజీని వాడకూడదని సెల్ ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని విద్యార్థులకు గుర్తుచేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సంప్రదించి విద్యార్థుల బిహేవియర్‌ను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ,మున్సిఫల్ మాజీ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, కళాశాల డైరెక్టర్ నర్సిరెడ్డి, చైర్మన్ యశ్వంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ మేఘన, నాయకులు పంబల బిక్షపతి, రామ్ చందర్ , రింగుల ప్రసాద్, హరికృష్ణ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

లోక్ అదాలత్‌లో రాజీ కుదుర్చుకోవడమే రాజ మార్గం

న్యాయమూర్తి రుబినా ఫాతిమా

నర్సాపూర్, మార్చి 9, ప్రభాతవార్త : జాతీయ లోక్‌అదాలత్‌లో కక్షిదారులు కేసుల్లో రాజీ కుదుర్చుకొని రాజీ పడటమే రాజ మార్గమని చీఫ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కం సీనియర్ సివిల్ జడ్జ్ మెదక్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్ న్యాయమూర్తి రుబినా ఫాతిమా అన్నారు. నర్సాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సౌజన్యంతో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కోర్టులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి రుబినా ఫాతిమా హాజరై రాజీ చేయదగ్గ కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా రుబినా ఫాతిమా మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయదగ్గ కేసుల్లో ఇరువర్గాల రాజీ కుదుర్చుకొని కేసులను తొలగించుకోవచ్చునని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్షణికావేశంలో తగాదాలు పడి కేసులు నమోదయి కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ కాలాన్ని వృధా చేసుకుంటున్నారని అన్నారు. ఈ కోపతాపాలను పక్కనపెట్టి రాజీ పడి సమయాన్ని వృధా చేయకుండా శాంతియుతంగా కేసులను పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి రుబీనా ఫాతీమా తదితరులు

సూచించారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 137 కేసులు పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలోపబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సాపూర్ ఆర్. రాఘవేంద్ర,అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది పి.సుధాకర్,ఎస్ఐలు బి.లింగం నర్సాపూర్, మధుకర్‌రెడ్డి శివంపేట్, రంజిత్ కుమార్‌కొడిపల్లి, ఏఎస్ఐ ఎం.డి.మిస్బోదిన్ చిలప్ చెడు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.డి.కాజాఅజీజ్ హైమద్ నర్సాపూర్, ఎస్.లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధుశ్రీ, లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి, బార్ ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ నర్సాపూర్ డి.శ్రీధర్‌రెడ్డి, న్యాయవాదులు ఏ.అంజిరెడ్డి, ఇక్బార